క్లుప్తంగా

ఎన్జీ కళాశాలలో ఉపన్యాస పోటీలు

రామగిరి(నల్లగొండ): పట్టణంలోని ఎన్జీ కళాశాలలో తెలుగు శాఖ, ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో డిసెంబర్ 11న భారతీయ భాషా దినోత్సవం సందర్భంగా శుక్రవారం తెలుగు భాషా వైశిష్ట్యం మాతృభాష ప్రయోజనాలు అనే అంశంపై విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో పీజీ తెలుగు విద్యార్థినుల కావేరి, నాగమణి ప్రథమ ద్వితీయ బహుమతులు గెలుచుకున్నారు. 3వ బహుమతిని డిగ్రీ విద్యార్థిని గౌతమి గెలుచుకుంది. వీరిని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అంతటి శ్రీనివాస్ అభినందించారు. అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ పరంగి రవికుమార్, తెలుగు శాఖ అధ్యక్షుడు డాక్టర్ వెల్దండి శ్రీధర్, తెలుగు అధ్యాపకులు డాక్టర్ టి.సైదులు, డాక్టర్ వాస భూపాల్, గోవర్ధనగిరి, ప్రభాకర్, లింగస్వామి, జానయ్య, శ్రవణ్‌కుమార్ పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

కనగల్ : బీఆర్ఎస్ పాలనలో జిల్లా కేంద్రంలో అప్పటి సీఎం కేసీఆర్ మెడికల్ కళాశాల మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం కనగల్ మండల కేంద్రంలో కేసీఆర్ చిత్రపటానికి బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి కట్ట శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో తలారి పరమేష్, మల్లేపల్లి అనిల్, రాజు, ప్రవీణ్, అఖిల్, వెంకన్న, శివ, యాదయ్య తదితరులున్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కేతేపల్లి: మండలంలోని చెర్కుపల్లి గ్రామంలో గల కస్తూరిబా గాంధీ బాలికల(కేజీబీవీ) పాఠశాలలో ఖాళీగా ఉన్న పీఈటీ పోస్టుకు గెస్టు ప్రాతిపదికన పని చేసేందుకు అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని పాఠశాల స్పెషల్ ఆఫీసర్ ఎం.వసంత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పీఈటీ పోస్టుకు ఎంపికైనవారిని ఈ విద్యా సంవత్సరం వరకు మాత్రమే విధుల్లోకి తీసుకుంటామని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 9 తేదీలోగా పాఠశాలలో స్వయంగా దరఖాస్తు అందజేయాలన్నారు.

ప్రభుత్వానికి సహకరించాలి

చిట్యాల: చిత్తశుద్ధితో పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి సహకరించాలని చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు అన్నారు. చిట్యాలలో శుక్రవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహకారంతోనే బ్రహ్మణవెల్లెంల ఉదయ సముద్రం ప్రాజెక్టు నిర్మించారని తెలిపారు. శనివారం బ్రహ్మణవెల్లెంల ఉదయ సముద్రం ప్రాజెక్టు ప్రారంభోత్సవం సందర్భంగా నిర్వహించనున్న సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పీటీసీ శేపూరి యాదయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చినమల్లయ్య, దుర్గా ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ ఎద్దులపురి కృష్ణ, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ బోడ స్వామి, ఐఎన్‌టీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు సయ్యద్, సాగర్ల గోవర్ధన్, ఇబ్రహీం, మేడిశెట్టి ఉమాశంకర్, జిట్ట చంద్రకాంత్, రాజేష్, మహాలింగం, దామనూరి సైదులు, రాంరెడ్డి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

సీఎం సభను విజయవంతం చేయాలి

కనగల్ : నల్లగొండ పట్టణ శివారు ఎస్ఎల్‌బీసీలో నిర్మించిన మెడికల్ కాలేజీ ప్రారంభోత్సవంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మాజీ జెడ్పీటీసీ నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

మహా మండప పూజ



మహా మండప పూజలో పాల్గొన్న భక్తులు

రామగిరి(నల్లగొండ): పట్టణంలోని క్రాంతినగర్ వీరాంజనేయ స్వామి ఆలయంలో శుక్రవారం మహా మండప పూజా మహోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మాడిశెట్టి వెంకటయ్య, బెల్లం యాదగిరి గురుస్వామి ఆధ్వర్యంలో పూజా మహోత్సవం నిర్వహించారు. అనంతరం మాలధారులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. కార్యక్రమంలో గురుస్వామి శివ, రాము, బొజ్జ నరసింహ, అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

మునుగోడు: మండలంలోని చీకటిమామిడి గ్రామంలో ముత్యాలమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నారబోయిన రవి ముదిరాజ్ శుక్రవారం రూ.20వేల విరాళం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు జీడిమెట్ల ధర్మయ్య, శ్రీను, చంద్రయ్య, ముత్తయ్య, చింతల లింగయ్య, జగన్, స్వామి, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



విరాళం అందజేస్తున్న నారబోయిన రవి

బీఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళి

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని శుక్రవారం జిల్లా కేంద్రంతోపాటు నల్లగొండ, నకిరేకల్, మునుగోడు నియోజకవర్గాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహాలకు, ఫ్లెక్సీలకు పలు పార్టీల, వివిధ సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

–సాక్షి నెట్‌వర్క్



నకిరేకల్ : అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నకిరేకల్ ఎమ్మెల్యే వీరేశం



శాలిగౌరారం : అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సామేల్



నకిరేకల్ : నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



తిప్పర్తి : ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో..



నల్లగొండ: అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎఫ్‌సీఐ డీఎం



చండూరు : గుండ్రపల్లి గ్రామంలో..



కేతేపల్లి: తుంగతుర్తిలో ..



నల్లగొండ : పూలమాల వేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



కట్టంగూర్ : మునుకుంట్లలో ..



ఎరుకల సంఘం ఆధ్వర్యంలో...



నల్లగొండ టూటౌన్: అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల



మర్రిగూడ : జెడ్పీ హైస్కూల్‌లో..



చిట్యాల: పెద్దకాపర్తిలో..



నల్లగొండటౌన్: ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో..



నల్లగొండ టూటౌన్: పూలమాల వేస్తున్న బీజేపీ నాయకులు



నల్లగొండ టౌన్: నివాళులర్పిస్తున్న నాయకులు

ఒకే గ్రామానికి మూడుమార్లు సీఎంలు

నార్కట్‌పల్లి: మండల పరిధిలోగల బ్రాహ్మణ వెల్లంల గ్రామానికి చరిత్ర ఉంది. ఈ గ్రామం నుంచి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రథమంగా నల్లగొండ ఎమ్మెల్యే అయ్యారు. ఆయన సోదరుడు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి భువనగిరి ఎంపీ, మునుగోడు ఎమ్మెల్యే అయ్యారు. అదే గ్రామానికి చెందిన చిరుమర్తి లింగయ్య నకిరేకల్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఒకే గ్రామానికి చెందిన ముగ్గురు మంత్రిగా, ఎంపీగా, ఎమ్మెల్యేలు కొనసాగారు.

మొదటిసారి వైఎస్ రాజశేఖరరెడ్డి..

రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కృషితో 2007 సెప్టెంబర్ 4న అప్పటి సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి గ్రామ సమీపాన బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. రెండోమారు అదే గ్రామానికి 2008లో సీఎం రాజశేఖరరెడ్డి వచ్చి ఎస్సీ కాలనీలకు ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రారంభించారు. శనివారం బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం ప్రాజెక్టు ప్రారంభానికి సీఎం రేవంత్‌రెడ్డి రానున్నారు. గ్రామానికి చెందిన కోమటిరెడ్డి బ్రదర్స్ రాజకీయంగా చురుగ్గా ఉండడంతోనే తమ గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని అంటున్నారు.

ఎమ్మెల్యేకు వినతి

చిట్యాల: మండలంలోని పెద్దకాపర్తి గ్రామ పరిధి శ్రీ తిరుమలనాథ స్వామి గుట్ట పక్కన రహదారిని రైతుల అవసరాలకు అనుగుణంగా వెడల్పు చేసేందుకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఆ గ్రామ రైతులు శుక్రవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఏర్పుల నర్సింహ, కుర్రు సత్తయ్య, ఏర్పుల వెంకన్న, మర్రి సత్తిరెడ్డి, మర్రి నాగిరెడ్డి, మర్రి రాంరెడ్డి, ముత్తయ్య, లింగయ్య, నర్సింహ పాల్గొన్నారు.

ఆకుల సోమన్నకు నివాళి

నకిరేకల్ : మండలంలోని కడపర్తి గ్రామంలో ఆకుల సోమన్న 13వ వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా సోమన్న విగ్రహానికి సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కందాల ప్రమీలా, ఆకుల భాస్కర్, పెంజర్ల సైదులు, రాజు, వంటిపాక కృష్ణ, సుదీర్, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి



చిట్యాల : ఎమ్మార్పీ భవనం ఎదుట దీక్ష చేస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగులు



కేతేపల్లి : దీక్షలో పాల్గొన్న ఉద్యోగులు

కేతేపల్లి: విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్రశిక్షా ఉద్యోగులను ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజ్ చేయాలని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి కంచర్ల మహేందర్ డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ సమగ్రశిక్షా ఉద్యోగులు శుక్రవారం కేతేపల్లిలోని ఎమ్మార్సీ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని ఎన్నికల సమయంలో రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ అమలుకు నోచుకోలేదన్నారు. ఇచ్చిన హామీని అమలు చేయకుంటే ఈ నెల 9వ తేదీ నుంచి నిరవధిక సమ్మెకు వెళ్తామన్నారు. నిరసన దీక్షలకు కేతేపల్లి జెడ్పీ పాఠశాల హెచ్‌ఎం యానాల నర్సిరెడ్డి, పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు. సమగ్రశిక్షా ఉద్యోగుల సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు గుమ్మల మంజులారెడ్డి, బంటు రవి, ఎ.మల్లయ్య, సైదులు, రాజేందర్, సుజాత, రేవతి, ఉమాదేవి, జానకి, రామేశ్వరి, మరియమ్మ, నాగమణి, మార్తమ్మ పాల్గొన్నారు.

తిప్పర్తి ఎమ్మార్సీ భవనం ఎదుట..

తిప్పర్తి : మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనం ఎదుట సమగ్రశిక్షా ఉద్యోగులు శుక్రవారం ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో సీఆర్పీలు కొండయ్య, బృహిని, సత్యనారాయణ, దాసు, పుష్పలత, ప్రసాద్, శ్రీదేవి, శంకరాచారి పాల్గొన్నారు.

చిట్యాల: సమగ్రశిక్షా ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ చిట్యాలలో ఎమ్మార్సీ భవనం ఎదుట సమగ్రశిక్షా కాంట్రాక్టు ఉద్యోగులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. కార్యక్రమంలో సీసీఓ వరలక్ష్మి, ఎంఐఎస్ కోర్డినేటర్ సరిత, సీఆర్పీలు ప్రవళిక, జయకాంత్, పీటీఐలు తిరుమలమ్మ, శ్రీలత, మెసెంజర్ యాదమ్మ పాల్గొన్నారు.

నకిరేకల్ (శాలిగౌరారం): సమగ్రశిక్షా ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని సమగ్రశిక్షా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మొలుగూరి కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ఉద్యోగులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రీ ఎంగేజ్ విధానాన్ని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. దీక్ష శిబిరాన్ని టీయూపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్, పీఆర్‌టీయూ మండల ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి, డీటీఎఫ్ నాయకుడు సైదులు సందర్శించి మద్దతు పలికారు. చంద్రశేఖర్, నాగయ్య, రేణుక, పరమేశ్, శేఖర్, నాగరాణి, సవిత, అనురాధ, కోటమ్మ, రాములమ్మ, సుజాత, భిక్షమయ్య, గీత, వెంకటమ్మ పాల్గొన్నారు.

మర్రిగూడ : తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండల సమగ్రశిక్షా ఉద్యోగులు ఎంఈఓ బిట్టు శ్రీనివాస్‌కు సమ్మె నోటీసు అందజేశారు. సమస్యలు పరిష్కరించకుంటే 7,9 తేదీల్లో రిలే దీక్షలు, 10 నుంచి సమ్మెకు వెళ్తామని తెలిపారు.

పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి

మర్రిగూడ : మండలంలో ఇళ్లు లేని పేదలందరికీ పార్టీలకతీతంగా ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని సీపీఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నీలకంఠం రాములు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మైల సత్తయ్య, గడగోటి వెంకటేష్, రామలింగాచారి, అయిలి కృష్ణయ్య, మేడిపల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

గుండా కిష్టయ్య మృతికి సంతాపం

నకిరేకల్ (శాలిగౌరారం): మండలంలోని గురిజాల గ్రామానికి చెందిన గుండా కిష్టయ్య జీవితం ఆదర్శప్రాయమని సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి అన్నారు. గురిజాల గ్రామంలో శుక్రవారం కిష్టయ్య దశదినకర్మలో ఆయన పాల్గొని కిష్టయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, నిమ్మల శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఐతగోని వెంకన్న, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

మునుగోడు: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎవరైనా దుకాణాల యజమానులు చెత్తను రోడ్లపై వేస్తే జరిమానా విధిస్తామని మునుగోడు ఎంపీడీఓ విజయ భాస్కర్ హెచ్చరించారు. శుక్రవారం ఆయన తెల్లవారుజామున మునుగోడు పట్టణంలో కలియదిరిగి పలువురికి సూచనలు చేశారు. అదేవిధంగా సంక్షేమ హాస్టళ్లను సందర్శించి వంట తీరును పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, పంచాయతీ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.


సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలకు క్షమాపణ చెప్పాలి




మాట్లాడుతున్న వర్షిత్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్

నల్లగొండ టూటౌన్: ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసినందుకు నల్లగొండ పట్టణంలోని పెద్ద గడియారం సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రజలకు క్షమాపణ చెప్పాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శుక్రవారం నల్లగొండలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పూర్తిస్థాయిలో రుణ మాఫీ చేయనందుకు, రైతు భరోసా ఇవ్వనందుకు, పింఛన్లు పెంచనందుకు, మహిళలకు రూ.2500 ఇవ్వనందుకు, విద్యార్థులకు రూ.5 లక్షల విద్యాకార్డు ఇవ్వనందుకు సంబరాలు జరుపుకుంటున్నారా అని ప్రశ్నించారు. ఎస్ఎల్‌బీసీ సొరంగాన్ని ఎప్పటికి పూర్తి చేస్తారో స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను దగా చేసి విజయోత్సవాలు జరుపుకోవడం సిగ్గుచేటన్నారు. హైదరాబాద్‌కు నల్ల గొండ దగ్గరగా ఉన్నా.. మంత్రులు హెలికాప్టర్ ఉపయోగిస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి పోతెపాక సాంబయ్య, అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ దాయం భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనం చెల్లించాలని ఆశా వర్కర్ల ధర్నా



నల్లగొండ టౌన్: వినతిపత్రం అందజేస్తున్న దండెంపల్లి సత్తయ్య, ఆశా కార్యకర్తలు



తిప్పర్తి : వినతి పత్రం అందజేస్తున్న ఆశావర్కర్లు

నల్లగొండ టౌన్: ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.18 వేలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నల్లగొండ పట్టణంలోని మాన్యంచెల్క, లైన్‌వాడ అర్బన్ ఆరోగ్య కేంద్రాల్లో ఆశావర్కర్లు నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆశా వర్కర్లకు ప్రతి సంవత్సరం 20 రోజులు వేతనంతో కూడిన క్యాజువల్ సెలవులు ఇవ్వాలని కోరారు. అనంతరం మెడికల్ ఆఫీసర్లకు ఆశా వర్కర్ల సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో చింత వజ్రమ్మ, ప్రేమలత, వీరభద్రమ్మ, సబిత, సౌజన్య, టి.స్వప్న, ఎం.శోభ, ఎం.సువర్ణ, షమీమ్, ఇద్దమ్మ పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల ధర్నా

తిప్పర్తి : తమకు కనీసం వేతనం రూ.18వేలు అమలు చేయాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం తిప్పర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట ఆశా వర్కర్లు ధర్నా నిర్వహించారు. అనంతరం డా.ప్రదీప్‌బాబుకు వినతిపత్రం అందజేశారు. మంత్రాల మంగమ్మ, టి. పార్వతమ్మ, పుల్లమ్మ, రాజేశ్వరి, ప్రేమలత, చంద్రకళ, యాదమ్మ, శైలజ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



నల్లగొండ: చెక్కులు పంపిణీ చేస్తున్న గుమ్ముల మోహన్‌రెడ్డి

నల్లగొండ: రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహకారంతో తొరగల్ గ్రామానికి చెందిన పలువురికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను నల్లగొండలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య అందజేశారు. తొర్రగల్ మాజీ సర్పంచ్ మాధవియాదయ్య, మాజీ ఉప సర్పంచ్ చింత ప్రసాద్, వీరయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కనగల్ : మండల పరిధిలోని జి.యడవల్లి గ్రామానికి చెందిన 20 మందికి మంజూరైన రూ.6,30,000 విలువ గల సీఎం సహాయ నిధి చెక్కులను కాంగ్రెస్ పార్టీ కనగల్ మండల అధ్యక్షుడు గడ్డం అనూప్‌రెడ్డి శుక్రవారం గ్రామంలో అందజేశారు. ఈ సందర్భంగా కనగల్ మండల యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా నూతనంగా ఎన్నికైన గొని నరేష్‌ను సన్మానించారు.

ఎస్పీఆర్ విద్యార్థుల ప్రతిభ

నల్లగొండ: శ్రీనివాస రామానుజన్ ఒలింపియాడ్ ఫలితాల్లో నల్లగొండ ఎస్పీఆర్ విద్యార్థులు ప్రతిభ చాటారు. నవంబరు 11న నిర్వహించిన మొదటి దశ రామానుజన్ ఒలింపియాడ్‌లో పాల్గొన్న ఎస్పీఆర్ పాఠశాలకు చెందిన 21 మంది విద్యార్థులు రెండో దశ అర్హత సాధించినట్లు పాఠశాల చైర్మన్ బైరెడ్డి హిమవంతరెడ్డి, కరస్పాండెంట్ నన్నూరి రాంరెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ కొరివి వరప్రసాద్, ప్రిన్సిపాల్ అంథోనిలు తెలిపారు.



ప్రతిభ చూపిన విద్యార్థులతో పాఠశాల యాజమాన్యం



సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన భారీ హోర్డింగ్

క్రీడా సామగ్రి అందజేత

చిట్యాల: మండలంలోని వట్టిమర్తి గ్రామ జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు ఆ గ్రామానిక చెందిన డాక్టర్ నర్రా గోపాల్‌రెడ్డి సుమారు రూ.ఇరవై వేల విలువ గల వివిధ రకాల క్రీడా సామగ్రిని శుక్రవారం అందజేశారు. ఇన్‌చార్జ్ హెచ్‌ఎం ఎస్.యాదయ్య, ఉపాధ్యాయులు పి.ఆనంద్, నీరజ, చంద్రయ్య, అనీస్ పాతీమా, నర్సింహ పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు ఫిర్యాదు

కట్టంగూర్ : మండల కేంద్రంలోని కల్మెర రోడ్డు సమీపంలో ఉన్న ముత్యాలమ్మ, మారమ్మ ఆలయాలకు చెందిన భూమిని ఆక్రమించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు శుక్రవారం తహసీల్దార్ గుగులోతు ప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో చెవుగోని జనార్దన్, అంతటి శ్రీను, అంతటి నాగేష్, కన్నయ్య, రమేష్, పోగుల అంజయ్య, శంకర్, అంతయ్య ఉన్నారు.